కథావిక

అంతస్తులు

శ్రీ బి. నాదముని

ఆ ముగ్గురబ్బాయిలూ ఒకట్టు మొదటిఫారంనుంచి స్కూలంతైనల్ క్లాసువరకూ యెప్పుడూ ఒకరుసరసనే ఒకరు కూర్చునేవారు సినిమాలకి షికార్లకి కూడ కలసివెళ్ళేవారే కాని ఎవరంతకు వారు పోయేవారుగా దెప్పుడూ ముగ్గురిలో ఎవరు కనుపించినా మిగతాయిద్దరుకూడ అక్కడే వుంటారని అందరు తెలుసుకునేవారు అన్నదమ్ములకంటె యెంతో ఐక్యతతో మెలిగేవారు. సమాన వయస్కులే గాక, తెలివితేటల్లో కూడ సమానంగానే వుండేవారు. భేదమల్లా రమణ ఇంగ్లీషులో క్లాసులోకెల్లా మొదటి మార్కులతీస్తే, రామం తెలుగులోను, శేఖరం లెక్కల్లోను తీసేవారు. వారి స్నేహాన్నిచూచి వోర్వలేని కొందరు వారిని 'మిత్రత్రయుమ'ని ఎగతాళి చేస్తూండేవారు

రమణ కాలేజీ లెక్చరర్ గోవిందరావుగారి కుమారుడు. రామం పట్టణంలోకెల్లా పేరొందిన ధనవంతుడు సూర్యనారాయణగారి యేకైక సంతానం. శేఖరం ఎలిమెంటరీ స్కూల్ టీచర్ రామనాథంగారి కడగొట్టు కొడుకు.

ప్రతిరోజూ సాయంకాలం ఆయేసరికి మిత్రత్రయం షికారు వెళ్ళేవారు. కానీటోరియం రోడ్డువేపో, లేక అలా బాహుదానది యొడ్డుకి తిన్నెలవేపో పోయేవారు. గానుగ చెట్ల నీడల్లో భావినిగూర్చి కమ్మని కలలు కనేవారు తమ స్నేహం శాశ్వతమైందిగా వుండాలని, జీవితాంతమూ యెక్కడున్నా, ఎవరేం చేస్తున్నా ఒకరొకరు మరచిపోకూడదని, తమ శరీరాలు వేరైనా మనసులు, మనస్సుల్లోని భావాలు ఒకటేనని యేమేమో మాట్లాడుకునేవారు. అలా అని బాసలుకూడ చేసుకునేవారు.

స్కూల్ ఫైనల్ పరీక్షాఫలితాలు వచ్చాయి. అందరూ అనుకున్నట్టే మిత్రులూ కృతార్థులయ్యారు. ఫలితాలు తెలిసిన సాయంకాలంకూడ వాహ్యాళికెళ్లినప్పుడు ముగ్గురూ ఒకే కాలేజీలో చేరాలని, హైస్కూల్లోని స్నేహానికి మిన్నగా కాలేజీలో ప్రాణమిత్రులుగా మెలగాలని కూడ అనుకున్నారు

కాని వారి నిర్మల హృదయాల్లోని అమాయిక భావాలు, పూహలు కాలేజి తెరచేసరికల్లా వుత్తవయి నాయిలెక్చరర్ గోవిందరావుగారికి గుంటూరు ట్రాన్సఫరార్డర్ వచ్చింది రమణ కిన్నీళ్ళలో మిత్రద్వయానికి వార్తచెప్పి బావురుమని యేడ్చాడు రామం, శేఖరం యెన్ని విధాలా అతన్ని వోదార్చి వారానికో వుత్తరం వ్రాయడం మానకోకపోతే అందరూ వొకచోట కలుసుకోనే మరత్తోటి ఒప్పించి వోదార్చారు మరువాడు కైవ్వస్టేషన్లో కూడ మిత్రత్రయం కలిసింది రామం, శేఖరం కన్నీళ్లతో వీడ్కోలిచ్చి మిత్రుణ్ణి పంపివేశారు తిరిగి యిళ్ళకు వచ్చేటప్పుడు వారిద్దరి హృదయాలు యేదో తీరని వెలితితో తున్నాయి ఎవరంతకు వారు రమణతోటి తమ సహచర్యాన్ని గూర్చి మనసుల్లోనే తలపోసుకుంటూ మౌనంగా నడిచారు.

రామంయింట్లో అడుగు పెడ్తూనే తన టైపైర్ లో పడుకొని పేపర్ చూస్తున్న సూర్యనారాయణగారు పిలిచారు "మెడ్రాస్ లయోలా కాలేజీ నుంచి సీటు వచ్చిందోయ్!" అంటూ సూర్యనారాయణగారు ఒక కాగితాన్ని అతని చేతిలో పెట్టాడు అంతకన్నా రామం తను ఆ పూరి కాలేజీలోనే చదువుతానని భావించుకునేవాడు. కాని సూర్యనారాయణగారు లయోలా కాలేజీలో సీటు కోసం ప్రయత్నిస్తూన్నప్పటి అతనికి తెలియదు

"ఇక్కడే చదువు లేవేం కాన్నా!" రామం చెరకు చెరగ్గా అన్నాడు

సూర్యనారాయణగారు కళ్లద్దాలు సరిచేసుకుంటూ "ఇక్కడేంటోయ్ చదివేది! అల్లరిమూక! ఒక క్రమశిక్షణా పాడా! ఏం, మెడ్రాసు చదువు చేదా?" అన్నారు కొంచెం ఎగతాళిగా.

"అదికాదు - కాన్న" ఏదో అనబోయాడు రామం.

"అతీ - ఇదీ యేదీకాదు లేవు రాత్రికి నీ ప్రయాణం! అలాగా స్నేహితులు నీ పూను" అన్నారు కోపంగా సూర్యనారాయణగారు!

నాన్నగారి ముందు మరింకేం మాట్లాడలేకపోయాడు రామం తల వంచుకుని తన గదిలోకి పోయాడు

అదే రోజు రామనాథంగారింట్లో కూడ శేఖర్ భావిని గురించి చర్చలు జరుగుతున్నాయి.

శేఖరం దీనవదనంతో తండ్రి ముందు, ధాన్యంకొట్టులో గుమాస్తాగా పని చేసే అన్నగారిముందు నిలుచొనివున్నాడు. రామనాథంగారంటున్నారు. "ఏనాటి కానాడు పూటగడవటమే కష్టంగావుంది. కాలేజి చదువు మాటలా! ముందుగా పుస్తకాలు ఫీజుకే రెండొందలు గావాలి! కుటుంబపరిస్థితిని ఆలోచించు నాయనా!"

శేఖరం యేమీ మాట్లాడలేకపోయాడు కాలి బొటనవ్రేలితో నేలను రాస్తూ తలవంచుకు నిలుచున్నాడు

"సర్వీస్ కమిషన్ పరీక్షకు కూర్చుంటే బాగుంటుంది" అన్నాడు అన్నయ్య

అన్న అలా అంటూంటే శేఖరానికి బక్కచిక్కినముఖాలతో ఫైళ్ళు వంకన బెట్టుకిపోయే గుమాస్తాలు గుర్తుకు వచ్చారు.

"అంతే నాయనా! మరేమార్గమూ లేదు" అంటూ రామనాథంగారు నిట్టూరుస్తూ లేచారు

ఆనాడు సాయంకాలం మిత్రులిద్దరూ బాహుదానది యొడ్డుకి తిన్నెలపై కలతనుకున్నారు ఇద్దరిముఖాలు దీనంగా, విషాదంగా వున్నాయి ఎద్దరి మనసులూ మూగబోయాయి ఒకరి పరిస్థితిని మరొకరు చెప్పుకొని ఒకరొకరు ఓదార్చుకున్నారు. శరీరాలెక్కడున్నా మనసులు ఒకచోటే ననుకుటూ విషాదంలోనే సంతృప్తిపడుతూ ఒకరి దగ్గర ఒకరు కలవుపుచ్చుకొని యిండ్లకుపోయారు

పది కాలెండర్లు మాటిపోయాయి. పది సంవత్సరాల్లోను ఒక యేడు మాత్రమే మిత్రులమధ్య వుత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. తరువాతి యెడలమైవారో యెవరికీ తెలియదు సర్వీసుకమిషన్ ప్రసాదించిన గుమస్తా ఉద్యోగంలో కాలాన్ని నెట్టుకు వస్తున్నాడు శేఖరం ముగ్గురు బిడ్డల తండ్రతను పదేళ్ళలోను పదిసార్లు ట్రాన్స్‌ఫరయ్యాడు నెలరోజుల క్రిందటే కొత్తగా విజయవాడ సబ్‌కలెక్టర్ ఆఫుసుకిమారి పని చేస్తున్నాడీ ప్పుడు చాలీచాలని జీతమూ, బిడ్డల అనారోగ్యమూ, భార్య సణుగుళ్లుమధ్య సతమతమై పోతున్నాడు ఉత్సాహము, ఉద్వేగాలు పూనే నిరుత్సాహము, నిరాశ అతనిలో గూడుకట్టుకున్నాయి గానుగెద్దులా బ్రతుకుతున్నాడు.

శేఖరం విజయవాడ ఆఫీసులో చేరి నెల తిరక్కముందే సబ్‌కలెక్టరుగారికి ట్రాన్సఫరొచ్చింది మారిపోయే కలెక్టర్ గారికి వీడ్కోలూ, నూతనంగా వచ్చే కలెక్టరుకు స్వాగతం యిచ్చేందుకు విజయవాడలోని ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, కోటీశ్వరుడుమైన శ్రీ రామారావుగారు పెద్ద విందు నొకదాన్ని యేర్పాటుచేశారు. రామారావుగారి మాడంతస్థుల మేడముందుండే అందమైన తోటలో యేర్పాట్లన్నీ బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. కలెక్టరేట్ గుమాస్తాలు, ప్యూన్లు క్రొత్త అధికారి దయ సంపాదించాలనే కుతూహలంతో ఎంతో అణకువ, భక్తివిశ్వాసాలు కనపరుస్తూ విందుకు ముందు అటూ యిటూ హడావిడిగా తిరుగుతూ యేర్పాట్లలో చిన్నచిన్నలోపాన్ని సవరిస్తున్నారు గుమాస్తా శేఖరంకూడ వారిలో ఒకడని చెప్పనవసరమేమీలేదు

విందు సమయ మాసన్నమైంది. ఒచ్చే కార్ల హడావుడి ఎక్కువైంది పేరొందిన వ్యాపారస్థులు, అధికారులు, ప్లీడర్లు, డాక్టర్లు తమ తమ సముచిత స్థానాల్లో అధిష్ఠులయ్యారు చిరు బెంచీలమీద గుమాస్తా శేఖరం కూర్చున్నాడు ల్యాండ్ మాస్టర్ కొత్తకారు గేటుముందు ఆగింది ఇద్దరు కలెక్టర్లూ, రామారావుగారు కారులోంచి దిగారు కలెక్టరేట్‌ను నమ్ముకుని బ్రతికేవారంతా తమనూ, తన అధికారిని తలలెత్తి చూస్తున్నారు శేఖరం కర్చు నలంపుకొని మరీచూచాడు మూతన అధికారి ముఖం తనకు చిరపరిచితమైందిగా కనపిస్తోంది. కాని గుర్తుకు రావటంలేదు అయిదు నిముషాలపాటు అతని ఆలోచనలన్నీ గతానికి గంతేశాయి "ఆ "రమణ" అన్నాడు అప్రయత్నంగా. ప్రక్కనే కూర్చున్న తోటి గుమాస్తా 'హుష్' అన్నాడు నిశ్శబ్దంగా వుండమని సూచిస్తూ. శేఖరంలో ఆపుకోలేని వుద్వేగం పుట్టుకొస్తోంది ఆ వుద్వేగంలో తనెవరో, తన అంతస్థు యెంతటిదో కూడ మరచిపోయాడు అప్పుడేపోయి చిరకాల మిత్రుణ్ణి కౌగలించుకుందామనుకున్నంత వుద్రేకంలో పడి, తిరిగి తన స్థానాన్ని గుర్తుకు తెచ్చుకొని వూరుకున్నాడు. తల వంచుకుని గతసాహచర్య మధుర దృశ్యాల్ని వూహించుకుంటున్నాడు

"సోదరులారా!" శ్రీరామారావు గారేదో మాట్లాడుతున్నారు. శేఖరం తలెత్తి పైకి చూశాడు "ఆ రామయ్యేనా రామారావు!" గొణిగాడు ప్రక్కనుండే గుమాస్తా తీవ్రంగా చూశాడు శేఖరంవేపు.

రామారావుగారు, కొంతమంది అధికారులు కొత్త కలెక్టరుగారికి ఒక్కొక్కర్నే పరిచయం చేస్తున్నారు. షేక్ హ్యాండ్స్, నమస్కారాలు ప్రతి నమస్కారాలు జరుగుతున్నాయి ఒక్కొక్క వరుసే దాటుకుంటూ తీవిగా నడుస్తున్నారు. సూతశాధికారి దగ్గరకొచ్చేసరికల్లా గుమాస్తాలంతా వంగివంగి నమస్కారాలు చేశారు శేఖరం జడధరరునిలా నంచలనం లేకుండా అలానెనిలబడ్డాడు. "ఓ, ఐ సీ" అంటూ అందరికీ కలసి ఒక నమస్కారం పారేసి అధికారి యితర్లతో సాగిపోయాడు గుర్తించకుంటే బాగుండునను కున్న శేఖరం వారు గుర్తించనందుకు సంతోషించడానికిబదులు ఎంతో ఖేదపడ్డాడు

మరునాడు ఆఫీసులో శేఖరం సంతకాల కోసం ఆఫీసర్ని దర్శించాల్సి వచ్చింది టేబుల్ ఫాన్ చల్లని గాలిని సరఫరా చేస్తోంటే తమన్ చైరులో కూర్చుని సిగరెట్ పొగ ఫామన్‌గా వదలుతున్నారు సబ్‌కలెక్టర్ రమణరావుగారు ప్యూన్ వచ్చి గుమస్తా సంతకాలకు వస్తున్నాడని తెలియ బరచాడు ఆర్డర్ కొఱకెదురు చూస్తున్న శేఖరం యెదలో వింత వింత ఆలోచనలు రేకెత్తుతున్నాయి. మిత్రులకీ తనకీమధ్య. అంతలోనే ప్యూన్ రమ్మంటున్నారనే కబురు తెచ్చేసరికి కోటు సరిచేసుకుంటూ మామూలుగానే నమస్కారం చేస్తూ లోనికి వెళ్ళాడు రమణారావు వచ్చే గుమస్తా వైపు పరిశీలనగా చూచాడు శేఖరం కూడ తలెత్తి యిప్పుడు తనపై అధికారియైన ఒకలాటి తన ప్రాణమిత్రుడి వైపు చూచాడు. రమణరావు చేతిలోని కాలుతున్న సిగరెట్ క్రిందపేని 'శేఖరం' అన్నాడు.

'అవును నేనేనోయ్ రమణా' అందామనుకున్న శేఖరం "రమణారావుగారా" అన్నాడు అప్రయత్నంగా. అధికారంలో వున్న రమణ శేఖరాన్ని యెంతో ఆప్యాయంగా చూస్తూ కూర్చోమన్నాడు మిత్రులిద్దరు ఒక గంటపాటు తమ అంతరాలని మరచిపోయి చిన్ననాటి తమ స్నేహాన్ని గురించి యేవేవో మాట్లాడుకున్నారు రమణరావు యెంతో బాగా, తమ యిద్దరిమధ్యా యే అడ్డంకులు లేనట్లు మాట్లాడుతున్నా శేఖరం ఫ్రీగా మాట్లాడలేకపోయాడు. "రాత్రి ఎనిమిదిగంటల్లా బంగాళాలోకి వస్తావుకదూ! రామంకూడ వస్తాడు" అన్నాడు రమణరావు శేఖరం తలూపాడు.

కలెక్టరుగారు, గుమస్తా శేఖరం ఆప్యాయంగా మాట్లాడుకుంటూంటే ఆఫీసులోని స్టాఫంతా గుసగుసలు ప్రారంభించారు. గుమస్తాల్ని ప్యూన్లతో సమానంగా చూసే హెడ్ క్లర్క్ ఆఫీసర్ గదిలోంచి వచ్చే శేఖరాన్ని చిరునవ్వుతో ఆహ్వానించాడు. ఆ క్షణంవరకు మామూలు గుమస్తాగా చూడబడే శేఖరానికి ఆఫీసులో యెంతో గౌరవమొచ్చింది. క్షణంలోవచ్చిన ఆ మార్పునంతా గమనించిన శేఖరం విస్తుపోయాడు 'త్వరగా ప్రమోషన్ సంపాదిస్తాడు లేరా!' అని ఒక గుమస్తా మరొకడితో చెప్పుకోవటం విన్న శేఖరానికి ఏమనుకోవాలో యేమీ అర్థం కాలేదు. సినిమాల్లో సస్పెన్సు పుట్టించేందుకు సృష్టించే సంఘటనలుగా ఒక దానివెంట ఒకటిగా వస్తున్న దృశ్యాలకిరీడు కట్టు కోలేక త్వరత్వరగా తన పని చూసుకొని ఇంటికి అలావూరు బయటకు వెళ్ళిపోయాడు.

కృష్ణానది నిండుగా ప్రవహిస్తోంది. ఆనకట్టదగ్గర నీరు జలజల ప్రవహిస్తోంది మహా వరవడిగా ఆనకట్టకు దగ్గరగా ఎత్తయిన రాతిమీద కూర్చున్న శేఖరంలోకూడ ఆలోచనలు ప్రవహిస్తున్నాయి రమణ, రామం, తను ముగ్గురు ఒకటిగా మెలిగేవారు. కాని నేడో తమ మధ్య తీరని అగాధాలు భయంకొల్పుతూ వున్నాయి. వారిఅంతస్తులువేరే! తన అంతస్తువేరే! ఎవరు దీనికి కారణం? తనలోలేని గొప్పతనం వారిలో యేముంది? తనుకూడ ధనవంతుడయి వుండి ఉన్నత విద్యలు సాగించి వుంటేనో! మానవునికి మానవునికి మధ్య యీ నిమ్నోన్నతాల సృష్టికి కారణం సమాజంలోని ఒక దుష్టశక్తి మాత్రమేకదూ! ఒకానాటి సహచరుడికి నేడు సేవకుడు తను తను, తన బ్రతుకు అన్నీ అతని గుప్పెట్లో వున్నాయి ఇలా తలపోస్తూంటే అతనికి ఆఫీసులోని గుసగుసలు గుర్తుకొచ్చాయి. ఛీ! అనుకున్నాడు. ఒకనాటి స్నేహాన్ని పణంగాపెట్టి స్వార్థాన్ని కొంటాడా తను.

ఎనిమిది గంటల హైరన్ కూసేవరకు అలానే ఆలోచిస్తూ వుండిపోయాడు. తర్వాత యేదో ఒక నిర్ణయానికి వచ్చినట్టు గబగబా కలెక్టర్ గారి బంగళావేపుకి నడిచాడు.

రమణ, రామా యిద్దరు సిగరెట్లు తగలేస్తూ మిత్రుని రాకకొర కెదురు చూస్తున్నారు శేఖరం లోని కదుగు పెడ్తూనే రామం యెంతో ఆప్యాయంగా కరస్పర్శచేసి కూచోబెట్టాడు. రమణ శేఖరం జీవితానికి జాలి కనపడుతూ ఓదార్చాడు.

రాత్రి పండ్రెండు దాటినంతవరకు మిత్రులమధ్య యిష్టాగోష్ఠులు జరిగాయి శేఖరంకూడ తన అంతస్తును మరచిపోయి వారితో సమానంగా వ్యవహరించాడు రామం శేఖరాన్ని వుద్యోగానికి రాజీనామాయిచ్చి తన ఫ్యాక్టరీలలో జేనరల్ మేనేజర్‌గా వుండమన్నాడు. కాని శేఖరం సుతరామూ అంగీకరించలేదు,

ఆ రాత్రి మిత్రులు విడిపోయేముందు రమణరావు, రామాలు వేపు చూస్తూ శేఖరం యిలా అడిగాడు "మీకుకల అధికారం, పలుకుబడిలో నాకొక సహాయం చేయాలి"

మిత్రులిద్దరు "అంతకంటేనా" అంటూ అంగీకారం తెలిపారు.

"నిజమేనా" శేఖరం ప్రశ్నించడం చూచి వారు ఆశ్చర్యపడ్డారు రమణరావు బాధ కనబరుస్తూ "శేఖరం! నీ అంతకు నీవే నిన్నుకించపరచు కుంటున్నావు! చెప్పు! ఏమైనాసరే నీవు కోరేపనిని మాశక్తి యుక్తులన్నీ వినియోగించైనా నెరవేరుస్తాము!" అన్నాడు. రామంకూడ రమణరావు మాటల్ని బలపరచాడు

"వెంటనే నన్ను యీ వూరినుంచి వేరొక చోటికి బదిలీచేయించడమే నేను కోరేది" అన్నాడు బాపీగా శేఖరం!

మిత్రులిద్దరూ తిరిగి నివ్వెరపోయారు. ఎంతో బ్రతిమాలాడి వారించబోయారు. కాని శేఖరం తన పట్టు వదలలేదు అలా చేస్తేనే వారిని స్నేహితులుగా భావిస్తానని, లేకుంటే రేపే రాజీనామా పెడతానని చెప్పటంతో వారింకేమీచేయలేకపోయారు

జూపిటర్‌వారి "ఉమా సుందరి"లో - కన్నాంబ, శ్రీరంజని.

గ్రంథసమీక్ష

ప్రేమచంద్ కథలు

వెల రెండు రూపాయలు

విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ-2

సుప్రసిద్ధ రచయిత శ్రీ ప్రేమచంద్ వ్రాసిన కథలలో పదమూడు కథలు అనువదించబడి ఈ పుస్తక రూపం ధరించాయి

ఈద్‌పండుగవాడు, ఊరేగింపులు, బోడెద్దులు, రాసలీల, మా అన్నగారు, కైపు, పోటాపోటీ, ఆత్మారామ్, ప్రేరణ, శేరుంబావు గోధుమలు, బిళ్ళంగోడు, లాటరీ, చదరంగ యోధులు అనే ఈ పదమూడు కథలు అన్నీ ఒకే తరహాకు చెందినవికావు

బోడెద్దులు కథ జంతువులుకూడా ఆదరాభిమానాల్ని గుర్తించగలవనీ, పరిణామ క్రమంతో దిగువ స్థాయికి చెందినవైనా ప్రేమాభిమానాలంటాయనీ, వాటిని కూడా ఆదరించడం కనీసం మన స్వార్థ ప్రయోజనాలకైనా అవసరమనీ చెపుతుంది.

చదరంగ యోధులు వ్యర్థవిలాస వినోదాలమధ్య కర్తవ్యం, బాధ్యతా నాచిత్యాలూ మరచిన ఇద్దరు జాగీర్దారుల పతనాన్నీ, దురహంకారాన్నీ కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.

ఊరేగింపు జాతీయోద్యమ దినాలకు సంబంధించినగాథ. వీరబలసింగ్ తన ఉన్నతాధికారుల మెప్పు పొందడంకోసం శాంతంగా సాగిపోతున్న ఊరేగింపుమీద లాఠీచార్జీ చేయిస్తాడు. గుర్రపు దళాలచేత తొక్కిస్తాడు. ఆ దౌర్జన్యం ప్రజలను భయభ్రాంతుల్ని చేయడానికి బదులు ప్రతిఘటనకు సమీకరిస్తాయి. చివరకు వీరబలసింగ్ పైవుద్యోగులమన్ననలకోసం భార్యను కూడా హింసించ వలసినస్థితి వచ్చేసరికి వెనక్కు తగ్గుతాడు.

పోటాపోటీ జోభూభగత్, చేచన్ చౌధరీల గ్రామకక్షలజాతీయోద్యమ స్పర్శతో మైతిలో సమసి పోయాయని వర్ణిస్తుంది. ఇద్దరూ ఒకరిని రెండోవారు హీనపరచి బలగంకూర్చుకోనేటందుకేజాతీయోద్యమసహాయం తీసుకొన్నా, దాని ప్రాబల్యం ఇద్దరినీ గ్రామసేవకు తెస్తుంది

ఈ విధంగా ఒక్కొక్క కథనే తీసుకొని చెప్పడం కన్న పుస్తకంలోని కథలన్నీ బాగున్నాయని చెప్తే చాలు.

శ్రీ గాజుల రామచంద్రరావుగారు తమ అనువాదాన్ని స్వతంత్ర రచనా అనిపించేటంతి సరళంగా నడిపారు. దానికి ఆయన నభినందించడం అవసరం

♦ ♦ ♦

గబన్

సుప్రసిద్ధ రచయిత శ్రీ ప్రేమచంద్ వ్రాసిన నవలకు శ్రీ ఆలూరి భుజంగరావుగారి అనువాదం

వెల మూడు రూపాయలు.

ప్రచురణ కర్తలు
విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ—2.

ప్రేమచంద్ ఆంధ్ర పాఠకులకి కాని చిరపరిచితుడూ, సుపరిచితుడూ అయిన వ్రాసిన సుందరమయిన రచనలలో గబన్ ఒకటి

జీవితసమస్యల్ని సరిగ్గా ముఖాముఖి ఎదుర్కొనలేక, అబద్ధాలకీ, అన్యాయాలకీ మంచితనాన్ని బలిచేసుకొని స్వార్థపరుని గాథ ఇది.

రమానాదుడు అకర్మణ్యుడు నిస్పృహచీ మనిషి విలాసప్రియుడు భార్య జాలపతో పెళ్ళినాడు కోసిన కోతలు బయటపడి పోకుండా కమ్ముకొనేటందుకై అప్పులు చేయడం, లంచాలుమేయడం, తలకు తగనిపనులకు పోవడం ప్రారంభిస్తాడు గింజుకొన్న కొద్దీ ఊబిలో దిగిపోవడం ప్రారంభిస్తాడు ఒక్క ప్రయత్నం చేసి తన సమస్యల్ని ముఖాముఖీ భార్యతో చెప్పి వేయగల ధైర్యం లేదు పూర్తిగా దిగి పారిపోతాడు అక్కడా ఇదేస్థితి అతని పిరికితనాన్ని పోలీసులు వుపయోగించుకొంటారు. భయపెట్టే, ఆశచూపే కూట సాక్ష్యం చెప్పిస్తారు.

తన సాక్ష్యం - దొంగసాక్ష్యం - కొందరికి ఉరి తగిలిస్తుందనిఎరుగునుకాని, తానేదో బాధలు పడలేక ఈ సుప్కార్యానికి సిద్ధపడ్డట్లు నమ్మించబోతాడు. విలాసయుత జీవితంకోసం మంచితనం, యోగ్యత అన్నీ కొట్టేస్తాడు

చివరవరకూ అల్లంత దూరంలో కనిపిస్తున్న విముక్తి మార్గాన్ని తన అకర్మణ్యత, విలాసప్రియత్వం, పిరికితనంమూలంగా అందుకోనే లేడు చివరకు అందుకొన్నా డంటే అతని ప్రజ్ఞేలేదు తన స్వార్థపరత్వాన్ని కమ్ముకొనేటందుకు అడ్డం పెట్టుకొన్న ఆడవాళ్ళు ఇద్దరు అతన్ని బయటపడేశారు

గబన్ అంటే ఆభరణం. ఆడవాళ్ళ నగలఆశ సంసారంలోనూ, సమాజంలోనూ ఎటువంటి కీడులూ, దుష్ప్రవృత్తులూ కలిగిస్తూందో చిత్రీకరించడానికి ఈ నవలను శ్రీ ప్రేమచంద్ ప్రారంభించారని పిస్తూంది కాని, త్వరలోనే ఆయన లేఖిని ఆ పరిధిని దాటేసింది. భార్యకున్న నగలప్రేమ రమానాథునివంటి అకర్మణ్యుల పతనానికి బాటిగా పని చేస్తూంది. అంతే

మనిషిలో మంచితనం వుండవచ్చు. సాధారణమైన పరిస్థితుల్లో యోగ్యుడే కావచ్చు. కాని, విలాసప్రియత్వం, నిష్పూచీగా వ్యవహరించడం అనేవి మనిషి యోగ్యతను గాక పిరికిదనానికి బాహ్య రూపాలు రమానాథుడు దానికి ఉదాహరణ అతని పతనానికి భార్యకి నగలమీద వున్న ప్రేమ కారణమే, అటువంటికే మరే అల్ప విషయమో మూలం అయి వుండేది.

శ్రీ ఆలూరి భుజంగరావుగారు చక్కని అనువాదాన్ని పాఠకులకందించారు.

♦ ♦ ♦

కన్నీరు

ప్రసిద్ధ రచయిత మహాసారచనకిది శ్రీ బెల్లంకొండ రామదాసుగారి ఆంధ్రానువాదం. ఇంగ్లీషుభాషలో ఇది "ఆడదాని బ్రతుకు" (వుమన్స్ లైఫ్) అనే పేరుతో పరిచితం

జీవితం మనం అనుకోనేటంత మంచిదీకాదు. చెడ్డదీకాదు. దానిలో మంచీచెడ్డా రెండూవున్నాయి కాని వాటివలన కలిగే సుఖదుఃఖాల తీవ్రత జీవితంమీద మనంపెట్టుకొనే ఆశలూ, కనే కలలూ మీద ఆధారపడి వుంటుంది.

జీసీ ఎన్నెన్నో ఆశలతో నిర్మించుకొన్న జీవనసౌధం అన్నివేపులా విచ్చిపోయింది పెద్దపెద్ద కలలుగన్న కుటుంబ జీవితంలో అన్నీ ఎదురెబ్బలే ఎన్నో కలలు కిట్టుకొన్న మగడు పట్టి తిరుగుబోతూ, పీనాసీ అవుతాడు కావాలని తపించి కన్న కూతురు నిర్జీవంగా పుడుతుంది ప్రాణాలన్నీ పెట్టుకుపెంచిన కొడుకు వ్యర్థుడై దూరం అవుతాడు చివరకు ఎంతో యోగ్యురాలుగా భావనలు పెంచుకొన్నట్లే ఎవరితోనో ప్రేమకలాపాలు సాగించిందని తెలుసుకొంటుంది. జీవితంలో అన్నీ ఎదురుదెబ్బలే.

ఎందరి భర్తలో పర స్త్రీలవెంట పోతున్నారు. ఎందరికో పిల్లలు పోతూనూ వున్నారు చెడిపోతూనూ వున్నారు కాని అందరూ జీసీలాగ 25 ఏళ్ళకే జీవితానందాన్నంతనీ కోల్పోవడంలేదు. కోసాలీ కోల్పోలేదు

కారణం జీవితం యెడ వారిద్దరూ పెట్టుకున్న ఆశలూ, దృక్పథాలే

ఈ జీవిత సత్యాన్ని మహాసా ఈ నవలలో అతి సాధారణంగా, హృదయానికి హత్తుకుపోయేట్లు మనోహరంగా చిత్రించారు శ్రీ రామదాసుగారి అనువాదం కూడా బాగుంది.

వెల మూడు రూపాయలు

ప్రతులకు
దేశికవితా మండలి
విజయవాడ - 2

—రామమోహన్.

స్వీకారం

ఎ ఇ యస్ హైస్కూలు మాగజైన్
(1956 ఏప్రిల్)

బొంబాయిలోని ఎ ఇ. యస్ హైస్కూలు విద్యార్థులు, అధికారుల, ఉపాధ్యాయుల సహకారంతో ప్రచురించిన పత్రిక.

ముఖచిత్రం మధురలోని బుద్ధశిల్పంతో ముచ్చటగావుంది. ఇంగ్లీషు, హిందీ, ముఖ్యంగా తెలుగు భాషలలో వివిధ విషయాలపై విద్యార్థులు, వ్రాసిన రచనలు, చిత్రాలున్నాయి రాష్ట్రేతరాంధ్రులు చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతో హర్షింపదగినది ప్రతులకు ఎ ఇ యస్ హైస్కూలు, సయాన్ రోడ్ - బొంబాయి - అని వ్రాయాలి.

♦ ♦ ♦

తెనాలి

(పక్షపత్రిక)

సంవత్సరచందా రు 1—8—0

ఎడిటర్ శ్రీ శేషుబాబు

ప్రతులకు. తెనాలిపత్రిక,
తెనాలి, గుంటూరుజిల్లా.

♦ ♦ ♦

పలైపదాలు

"కృష్ణశ్రీ" సంకలితము

వెల రు 3-8-0

ప్రతులకు
ఆంధ్రసారస్వత పరిషత్తు,
హైదరాబాదు.

♦ ♦ ♦

మూడు ఎలుగులు - మధ్య పసిపాప

మూలం. టాల్‌స్టాయ్

అనుకృతి. శ్రీ రెంటాల

వెల. ఆరణాలు

ప్రతులకు దేశకవితా మండలి,
విజయవాడ - 2.

ఆచార్య వినోబాభావే జూలై 20 నుంచి 8 వారాలపాటు సేలం జిల్లాలో పర్యటిస్తారు

చిత్రసమీక్ష

వేజెస్ ఆఫ్ ఫియర్
(నెత్తురు కూడు)

'భయం బ్రతుకు, బ్రతుకు భయం' నిరూపించే చిత్రం "వేజెస్ ఆఫ్ ఫియర్".

1953 లో కేన్సు చలన చిత్రోత్సవంలో ప్రథమ బహుమతి పొందిన ఈఫ్రెంచిచిత్రం త్వరలో విజయవాడ లీలామహల్ లో ప్రదర్శించబడనున్నది

జార్జ్ ఆర్నో వ్రాసిన నవలను ఆధారంగా చేసుకొని తీసిన చిత్రం ఇది

మధ్య అమెరికాలోని ఒక చిన్న ఎట్టణం దానికి విమానంద్వారా తప్ప మరే మార్గమూ లేదు అందులో ఒక అమెరికా ఆయిల్ కంపెనీకి అంతా పెత్తనం ఆ పట్టణంలో అన్ని జాతులవారు నికృష్టజీవితం గడుపుతూ వుంటారు అక్కడివారందరూ ఒకే లక్ష్యానికై తాపత్రయపడుతుంటారు. ఎలాగైనా విమానప్రయాణానికి తగినడబ్బు సంపాదించి అక్కడినుండి వెళ్ళిపోదామని కాని డబ్బు సంపాదించాలంటే పని కావాలి పనిలో వుంచుకొనేదీ, తీసివేసేదీ అంతా ఆయిల్ కంపెనీవారే. అంతా వాళ్ళదయాదాక్షిణ్యాలపైన ఆధారపడి వుంటుంది. ఇక్కడ నివసించేవారిలో హెచ్చుమంది నిరుద్యోగులే.

మధ్య అమెరికాలో ఎక్కడో ఒక చోట నూనె బావులు త్రవ్వుతుంటే అగని నిప్పుంటుకొంది ఆ నిప్పును ఆర్పివేయాలంటే తిరిగి ఆ గనినే ప్రేల్చివేయాలి కాని వాళ్ళవద్ద ప్రేలుడు పదార్థాలు లేవు

మూడెనలువద్దకు ఈ పట్టణం నుండి, ప్రేలుడు పదార్థాలతో నిండిన రెండు ట్రక్కులను తీసుకెళ్ళే వాళ్ళకి ఒక్కొక్కరికి రెండువేల డాలర్లు ఇస్తామని కంపెనీ అధికారులు ప్రకటిస్తారు

నల్గురు వ్యక్తులు అందుకు సిద్ధమౌతారు. ప్రమాద భరితమైన సుదీర్ఘ మార్గంలో వారు పయనిస్తారు అందులో ముగ్గురు మరణించి, ఒక్కడే గమ్యస్థానం చేరతాడు కాని బహుమానం పొందిన ధనంతో సుఖమయ జీవితం గడపవచ్చుననే ఆనందావేశంలో ట్రక్కును నడుపుతూ ప్రమాదానికి గురియై మరణించుతాడు.

మానవుల ప్రాణాల విలువ ఎంత స్వల్పమని అమెరికా కోటీశ్వరులు భావిస్తున్నారో, ఆకంపెనీ పరిపాలనా ప్రాంతంలో ప్రజలు ఎంత జీవితం గడుపుతున్నారో ఈచిత్రం తెలియ జేస్తుంది

ప్రతి సన్నివేశం ఎంతో ఆసక్తినీ, ఒళ్ళు గగుర్పొడిచే అద్భుత సాహసాలనీ కలిగి ఉన్నాయి ప్రతి సంఘటన నకూ చక్కనివాతావరణంతో కూడిన చిత్రం

ఇంగ్లీష్ సబ్ టైటిల్స్‌తో సులభగ్రాహ్యంగా ఉన్న ఈ చిత్రానికి మంచి ఆదరణ లభించగలదని విశ్వసిస్తున్నాం

In the great tradition...
The great tradition in Russian Literature right from the days of the great Pushkin to our own times has been one of devoted search for truth for realism in expression and mastery of the writer s craft That this great tradition and heritage is upheld and adored by the present generation is a fact which becomes instantly clear on reading these new novels by Soviet Masters
VERA PANOVA
LOOKING AHEAD
PLUKNITSKY
NISSO
THE OLD FORTRESS
VIKTOR LACIS
THE FISHERMAN'S SON
YURI RAZHOV
THE TANKER DERBENT
ALEXEI TOLSTOY
CHAPAYEV
Available with:
Visalaandhra Publishing House,
Buckinghampet (p.o), Vijayawada-2.
Peoples' Book House
Nizam Sahi Road, Hyderabad (A.P.)
Looking Ahead by Vera Panova Rs 1/14
Nisso by P Lukmitsky Rs 2/13
The Old Fortress by Vladimir Belayev Rs 4-6-
The Fisherman's Son by V Lacis Rs 2-11
Chapayev by D Furmanov R 2-9
The Tanker Derbent by Y Krimov Rs 1-6-